

బోధనా సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం


అంగన్‌వాడీలకు శిక్షణ ఇస్తున్న సిడిపిఒ

అంగన్‌వాడీ టీచర్లు పిల్లల్లో మేథాశక్తిని మెరుగుపరచడానికి బోధనా సామర్థ్యాన్ని పెంపొందించు కోవాలని కొత్తపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.గజలక్ష్మి అన్నారు. పోషన్ బీ పడాయ్ బీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉచ్చిలి జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల నందు మూడు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతులు అంగన్‌వాడీలకు వచ్చే పిల్లల కు మేథాశక్తిని పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ , సూపర్‌వైజర్లు కుమారి, పద్మావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అరటి ధర అధరహో

- పెరుగుతున్న అరటి గెలల ధరలు
- పండుగల నేపథ్యంలో పెరిగిన ధరలు
- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు
- సాగుపై ఆశక్తి చూపుతున్న రైతులు

ఇటీవల కాలంలో కర్పూర అరటి ధర పతనమవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులు, కౌలు రైతులు గత కొద్ది రోజులు నుంచి కర్పూర అరటి ధర ఆకాశాన్ని అంటడంతో రైతుల్లో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడులు, శిస్తు పోగా అరటి తోటకు పెట్టుబడి పెట్టడానికి పుష్కలంగా చేతినిండా డబ్బులు ఉండడంతో రైతులు మరియు కౌలు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాశక్తి- ఆత్రేయపురం

ఆరుగాలం శ్రమించి పంటలు బాగా పండి దిగుబడి బాగా వచ్చి మంచి ధర పలికితే అంతకంటే రైతుకు ఆనందం ఉండదు. ఉగాది, శ్రీరామనవమి పర్వదినాల పురస్కరించుకుని రావులపాలెం అరటి మార్కెట్ నుంచి వివిధ రకాల అరటి, కర్పూర, చక్కర కేలి, ఎర్రచక్ర కేలి, బూసవాలి, అరటి రకాలు ధరలు బాగా పెరగడంతో అరటి ఆరు గెలలు రూ.1500 నుంచి రూ. 4 వేలు పైబడి అమ్ముతున్నాయి. దీంతో కౌలు రైతుల సైతం ఆనంద వ్యక్తం చేస్తున్నారు. నిన్నటి వరకు అరటి దిగుబడి బాగా ఉన్న సరైన ధర లేకపోవడంతో కౌలు రైతులు సైతం పంటలకు ఎకరానికి రూ. రెండు లక్షల 50 వేల వరకు పెట్టుబడి పెట్టిన అరటి గెలలు ధర లేకపోవడంతో నష్టాల ఊబిలో కూరుకుపోయి. వారి పరిస్థితి దయనీయంగా మారింది. గత వారం రోజుల నుంచి ధర బాగా పెరగడంతో రైతులకు వ్యవసాయంపై ఆసక్తి చూపుతున్నారు. అరటి గెలలకు గిట్టుబాటు ధరలు ధర ఆశాజనకంగా ఉండడంతో రైతులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. పెట్టుబడులు పోను మళ్లీ పంట వేయడానికి కాస్త డబ్బులు రావడంతో రైతు ఆశలు చిగురిస్తున్నాయి. నియోజకవర్గంలోని 4 మండలాల రైతులు ఎక్కువగా కర్పూర ఆరటి రకం పంట వేయడానికి మొగ్గుచూపుతున్నారు. పంట పొలాలలో సారవంతం లేకపోయినప్పటికీ పంట దిగుబడి బాగానే వస్తుంది.


ఎగుమతులకు సిద్ధంగా ఉంచిన అరటి గెలలు

దీంతో ఎక్కువగా రైతులు, కౌలు రైతులు అరటి కర్పూర రకం వేయడానికి ఆసక్తి చూపుతున్నారు. కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం, రావులపాలెం, ఆలమూరు, కొత్తపేట మండలాలలో సుమారు 26 వేల ఎకరాల్లో రైతులు వివిధ రకాల అరటి పంటలను బాగు చేస్తున్నారు. వారం రోజుల నుంచి ధర భారీగా పెరగడంతో అరటి ఎగుమతులు ఊపందుకున్నాయి. అలాగే రావులపాలెం మార్కెట్ నుంచి మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్ తదితర రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తూ ఉంటారు. ఆ రాష్ట్రాల్లోనూ అన్ని ప్రాంతాలలో అరటి సాగును చేపట్టక ఎగుమతులు తగ్గాయి. ప్రస్తుతం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రావులపాలెం, అంబాజీపేట, రాజమహేంద్రవరం ప్రాంతాల్లో అరటి మార్కెట్ యార్డులు ఏర్పాటు చేశారు.

అప్పులు తీరి పెట్టుబడికి డబ్బులు వచ్చాయి



మూడు ఎకరాలు పొలం కౌలు తీసుకుని కర్పూర రకం అరటి వేస్తాను మొన్నటివరకు ధర లేక ఐన కాడికి అమ్ముకున్నాం గత వారం రోజులుగా అరటి ధర బాగా పెరగడంతో గెలకు రూ.300 పైబడి ధర పలుకుతోంది . అప్పులు తీరి మళ్లీ పెట్టుబడి పెట్టడానికి కాస్త డబ్బులు చేతికొచ్చాయి.

- బండారు స్వామి కౌలు రైతు లొల్ల

కోకో ప్రొసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు

కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాశక్తి - అమలాపురం


రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

జిల్లా వ్యాప్తంగా 2,400 ఎకరాలలో సాగవుతున్న కోకో పంట ఉత్పత్తులకు ఒకచోట ప్రొసెసింగ్ యూనిట్ నెలకొల్పేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి కో కో కమిటీ సమావేశంకలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులకు ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ తీరు పట్ల సరైన అవగాహన లేక గిట్టుబాటు ధరలు పొందలేక పోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అంతటికి ఒకే చోట ప్రొసెసింగ్ యూనిట్ నెలకొల్పి రైతులకు కాయ రూపంలోనే గిట్టు బాటు ధరలు కల్పించాలన్నారు. జిల్లా అంతటికి ఒకే చోట ప్రొసెసింగ్ యూనిట్ నెలకొల్పేందుకు శాస్త్రీయ విధానాలపై ప్రయోగాత్మకంగా అధ్యయనం చేయ నున్నట్లు వెల్లడించారు. రైతులు నేరుగా కోకో కాయను నేరుగా ఈ ప్రొసెసింగ్ యూనిట్‌కు తరలించి గుజ్జును విక్ర యించుకునే అవకాశం కల్పించే దిశగా కమిటీ చర్యలు చేపట్టాలని సూచించారు. యూనిట్ నెలకొల్పేందుకు వివిధ రకాల కో కో ప్రొసెసింగ్ యూనిట్లు సహకారం ఉద్యాన విశ్వవిద్యాల యం సాంకేతిక సహకారం కోరాలని ఆదేశించారు. నేరుగా గుజ్జు నుండి అత్యంత నాణ్యత ప్రమాణాలతో ప్రాసెసింగ్ చేస్తూ గిట్టుబాటు ధరను పొందడానికి అవసరమైన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ అనుసరించాలని సూచించారు. కాయ నుండి గింజల వరకు ప్రాసెసింగ్ విధానాలపై రమ్య ఫుడ్స్ ప్రతినిధులు జిల్లా కమిటీ సభ్యులకు పూర్తి అవగాహన పెంపొందించారు. గుజ్జును ఏడు రోజులు పాటు బాక్సుల ద్వారా ప్రాసెస్ చేసిన పిదప ఐదు రోజులు పాటు ఫెర్మెంటేషన్, సీజన్లను బట్టి సోలార్ డయ్యరులు ద్వారా ఎండ పెట్టాలని తదుపరి గింజల నాణ్యతను అంచనా వేస్తూ గిట్టుబాటు ధరలకు విక్రయించేలా విధివిధానాలను రూపొందించాలన్నారు. ముఖ్యంగా పోస్ట్ ప్రొసెసింగ్ విధానాలపై శాస్త్రీయ సాంకేతిక విధా నాలతో ప్రయోగాత్మకమైన అధ్యయనానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బివి.రమణ, కృషి వల ప్రతినిధి అడ్డాల గోపాల కృష్ణ, రమ్య ఫుడ్స్ ప్రతిని ధులు సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి అభ్యుదయ రైతు గుత్తుల సూర్య ప్రకాష్ ఉద్యాన అధికారి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - ముమ్మిడివరం



మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ రహంతుల్లా

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయిని సిహెచ్.పరిమళ అధ్యక్షతన పోక్సో చట్టం పై విద్యార్థినులకు న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, ముమ్మిడివరం జూనియర్ కోర్టు సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 18 ఏళ్ల లోపు చిన్నారులపై లైంగిక వేదింపులు, దాడులకు పాల్పడే వారికి పోక్సో చట్టం ద్వారా కఠిన శిక్షలు ఉంటాయన్నారు. యుక్త వయసులో విద్యార్థినిలు తాత్కాలిక ఆకర్షణకు లోనూ కాకుండా సత్ప్రవర్తనతో మెలగాలని, చిన్నారుల భద్రత కోసం ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు అమలు చేస్తున్నాయని, ముఖ్యంగా 18 ఏళ్ల లోపు చిన్నారులపై జరిగే లైంగిక దాడులు, వేధింపులను అరికట్టేందుకు పోక్సో చట్టం దోహదం చేస్తుందన్నారు. ఈ చట్టం ప్రకారం నేరానికి పాల్పడిన నేరస్తులకు నేర తీవ్రతను బట్టి జైలు శిక్ష, తీవ్రమైన లైంగిక వేధింపుల కేసుల్లో కఠినమైన మరణ శిక్షలు విధించే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ దాసరి సత్య నారాయణ ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలా సాగర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అరుణకిరణ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - అయినవిల్లి

తండ్రి పేరున సొసైటీ స్థాపించి, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన సత్యాల సత్యనారాయణ మెమోరియల్ ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ ఛైర్‌పర్సన్ సత్యాల అరుణ కిరణ్ ను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పి. గన్నవరం ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. శనివారం అయినవిల్లి మండలం ముక్తేశ్వరంలో సత్యాల సత్యనారాయణ మెమోరియల్ ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరాన్ని ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ ప్రారంభించారు. అమలాపురం కిమ్స్,మెడ్ యునైటెడ్ హాస్పిటల్ సౌజన్యంతో సమన్వయ మెడికల్ అసోసియేషన్ సమన్వయంతో ఈ మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి,దంత, జనరల్ మెడిసిన్, చిన్న పిల్లల వైద్యనిపుణులు సుమారు 90 మంది రోగులను ఉచితంగా పరీక్షించారు. ఈ కార్యక్ర మంలో మండల టిడిపి అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్, తొత్తరమూడి గ్రామ నాయకుడు మద్దాల సుబ్రహ్మ ణ్యేశ్వరరావు, స్థానిక సర్పంచ్ వారా జయసావిత్రి, లక్ష్మీ నరసింహ రామ్, వీరవల్లిపాలెం సర్పంచ్ సలాది బుచ్చిరాజు, అయినవిల్లి సర్పంచ్ కాకర శ్రీనివాస్, సమన్వయ మానేపల్లి మూర్తి తదితరులు పాల్గొన్నారు.


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ సత్యనారాయణ

పదో తరగతి సోషల్ పరీక్ష వాయిదా

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పదో తరగతి సోషల్ పరీక్ష వాయిదా పడిందని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం భాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31న జరగవలసిన సోషల్ స్టడీస్ పరీక్ష ఏప్రిల్1న జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం 31న రంజాన్ సెలవు ప్రకటించిన నేపథ్యంలో చేస్తూ పాఠశాల విద్యాశాఖ ప్రకటించిందని గుర్తు చేశారు. పరీక్ష వాయిదా పడిన దష్ట్యా ఈ నెల31న మెటిరియల్, ప్రశ్న పత్రాలు తీసుకుందుకు,నిల్వ కేంద్రాల వద్దకు సిబ్బంది వెళ్లకుండా సంబంధిత సిబ్బందికి సూచించారు.

ఒకేషనల్ పరీక్షకు 27 మంది గైర్హాజరు

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పదో తరగతి పరీక్షల్లో భాగంగా ఒకేషనల్ పరీక్షకు 27 మంది గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం భాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రెగ్యులర్, ప్రయివేటు విద్యార్థులు 2593మందికి గాను శనివారం 2566 మంది హాజరయ్యారన్నారు. అలాగే ముమ్మిడివరం మండలంలో రెగ్యులర్, ప్రయివేటు విద్యార్థులు 76 మందికి 76 మంది హాజరైనట్లు సంబంధిత విద్యాశాఖాధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 12 కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన డివైఇఒ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురంలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాల్లో శనివారం రామచంద్రపురం డివైఇఒ లక్ష్మణరావు తనిఖీ నిర్వహించారు. ఈ పరీక్షా కేంద్రంలో 68 మంది విద్యార్థులు ఒకేషనల్ పరీక్ష రాస్తున్నారు. ఈ పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ సూర్యనారాయణ, డివో రాధాకష్ణ, లను ఆయన అడిగి తెలుసుకున్నారు.

బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ అందజేత

ప్రజాశక్తి- రాజోలు

మలికిపురంలోని ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో శనివారం రాజోలు నియోజకవర్గ పరిధిలోని 26 మంది లబ్ధిదారులకు రూ.28.17 లక్షలు విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చెక్కులను రాజోలు ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ పంపిణీ చేశారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థికసాయం అందించి అండగా ఉంటున్నామని ఎంఎల్‌ఎ పేర్కొన్నారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుడుపూరులో డ్రెయినేజీ వివాదం

- పంట కాలువ లోకి నిర్మాణం కుదరదని రైతులు
- డ్రెయినేజీని పునరుద్ధరించాలని గ్రామస్తులు
- మంత్రి దృష్టికి పంచాయితీ


పూర్తి కావచ్చిన డ్రెయినేజీ నిర్మాణం

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలం లోని కుడుపూరు గ్రామంలో నిర్మిస్తున్న డ్రెయినేజీ పనులు నిలిపి వేయాలని రైతులు, డ్రెయినేజీ లేక అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు మధ్య వివాదం తలెత్తింది. ఇది చివరికి రాష్ట్ర మంత్రి వద్దకు పంచాయితీ చేరింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామం లో గత 30 ఏళ్లుగా డ్రెయినేజీలు లేక పాడవడం తో మండల పరిషత్ నిధులు రూ.4 లక్షలు మంజూరు చేశారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. అయితే ఇక్కడ డ్రెయినేజీ పంట కాలువ లోనికి నిర్మాణం చేపట్టారు. ఇక్కడ పంట కాలువలో నిర్మాణం కుదరదని రైతులు పనులు నిలిపి వేయాలని అధికారులకు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే గ్రామస్తులు గత 30 ఏళ్లుగా డ్రెయినేజీ నీరు పంట కాలువ లోనికి వస్తుందని అప్పటి నుండి లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకని ప్రశ్నించారు. మహిళలు డ్రెయినేజీ నిర్మాణం కొనసాగించాలి అని ఆటో లలో వెళ్లి మంత్రికి విన్నవించారు. ఈ వివాదంలో ఏం చేయాలని అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఈ లోగా కాంట్రాక్టర్ డ్రెయినేజీ నిర్మాణం మూడు వంతులు పని పూర్తి చేశారు.


డ్రెయినేజీ నిర్మించాలని మహిళల ఆందోళన

ఆక్వా జోన్‌పై గ్రామసభ నిర్వహణ

ప్రజాశక్తి - అల్లవరం

బోడసకుర్రు గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆక్వా జోన్ పై గ్రామ సభ గ్రామపంచాయతీ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి నాగేశ్వరరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. గ్రామంలో 55.65 ఎకరాలు ఈ క్రాప్‌లో నమోదు అయ్యి ఉండగా అ భూములను ఆక్వా జోన్‌లో పెట్టడం రభసకు దారి తీసింది. దీనిపై గ్రామ ఉపసర్పంచ్ అడపా వెంకటేశ్వరావు, విశ్రాంతి రెవెన్యూ ఉద్యోగి ఆరవ చంటికి తీవ్ర వాగ్వాదం జరిగింది. గ్రామ సర్పంచ్ సూచన మేరకు బోడసకుర్రు గ్రామంలో కొత్తగా చెరువు తవ్వకాలు చేయకుండా ప్రజల అభ్యంతరాల నేపథ్యంలో గ్రామపంచాయతీ తీర్మానం చేశారు. సభలో తీర్మానాన్ని పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శీను ప్రజలకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు చితం శ్రీను, బొంతు పల్లంరాజు, అయిల నాగేశ్వరావు, నాయకులు రొక్కాల నాగేశ్వరరావు, ముత్యాల బాబి, రోళ్ల శ్రీను, రొక్కాల నాగేశ్వర రావు, ఎఫ్‌డిఒ అశ్విని సత్య, విఆర్‌ఒలు ఉల్లిస్, చిట్టిబాబు, మత్స్య శాఖ సిబ్బంది ఇందిరా, మొల్లేటి లక్ష్మీనరసింహం,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విక్టరీ వెంకటరెడ్డికి 'జీవిత సాఫల్య సాధన' పురస్కారం

ప్రజాశక్తి - రావులపాలెం

రావులపాలెంకు చెందిన మాజీ సర్పంచ్, విక్టరి సంస్థల అధినేత, సిఆర్‌సి రూపశిల్పి గొలుగూరి వెంకటరెడ్డి (విక్టరీ వెంకటరెడ్డి)కి ఆంధ్ర నాటక కళాపరిషత్ జీవిత సాఫల్య సాధన పురస్కారం వరించింది. ఈ సందర్భంగా శనివారం విక్టరీ వెంకటరెడ్డిని హైదరాబాద్‌లో ఘనంగా సత్కరించారు. కమ్మ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు ఆంధ్ర నాటక కళాపరిషత్ 96వ వార్షిక నాటకోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా విక్టరీ వెంకటరెడ్డిని ప్రత్యేకంగా ఆహ్వానించి పురస్కారాన్ని అందచేసి ఘనంగా సత్కరిం చారు. విక్టరి వెంకటరెడ్డి సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు సిఆర్.సి నాటక కళాపరిషత్ ద్వారా నాటక రంగాన్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని ఆంధ్ర నాటక కళాపరిషత్ పెద్దలు, సినీ ప్రముఖులు ఆయన సేవలను కొనియాడారు.


పురస్కారం అందుకుంటున్న విక్టరీ వెంకటరెడ్డి

భవన నిర్మాణ కార్మికులకు భృతి కల్పించాలి


ప్రజాశక్తి - ముమ్మిడివరం


భవన నిర్మాణ కార్మికుల సమావేశం

భవన నిర్మాణ కార్మికులు అందరికీ గౌరవ భృతి అందించాలని సిఐటియు డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక గొల్లల విధిలోని భవన నిర్మాణ కార్మికుల భవనం నందు శనివారం ఇళ్ల సత్యప్రసాద్ అధ్యక్షతన సం ఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తొలుత విజయవాడలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర సదస్సు లో నిర్ణయాలు వివరించారు. భవన నిర్మాణ కార్మికులు వెల్ఫేర్ బోర్డు సాధనకై ఏప్రిల్ 24న జిల్లా కలెక్టరేట్ ల వద్ద జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 10 నెలలు గడిచిందని, కార్మిక శాఖ మంత్రి సుభాష్‌ను ఆరు సార్లు కలిసి సమ స్యల పరిష్కారానికి వినతిపత్రం ఇచ్చినా ప్రయోజనం లేకపోవడం దురదృష్ట కరమన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టే ధర్నాను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శీలం వెంకట్రావు, రెడ్డి వలి బాబా, కొముజు సత్తిబాబు, దొడ్డిపట్ల మాచరరావు, పేరూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


నూకాంబిక సన్నిధిలో హాస్యనటుడు జెన్నీ

ప్రజాశక్తి - ఆలమూరు


హాస్యనటుడు జెన్నీతో ఇఒ తదితరులు

చింతలూరు నూకాంబికా అమ్మవారిని ప్రముఖ సినీ నటుడు, రచయిత, మూకాభినయ కళాకారుడు పోలాప్రగడ జనార్ధన్ రావు (జెన్నీ) శనివారం దర్శించుకున్నారు. అమలాపురంలో జరుగుతున్న ఒక సినిమా షూటింగ్‌కు వచ్చిన ఆయన తన అమ్మమ్మ గారి ఊరు అయిన చింతలూరు వచ్చారు. ఈ సందర్భంగా ఉత్తర ముఖ వేంకటేశ్వరస్వామివారిని, నూకలమ్మ అమ్మవారి ఆలయాలను దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం ఇఒ ఉండవల్లి వీర్రాజు చౌదరి, చింతలూరు ఫణీంద్ర కుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గన్ని వెంకట్రావు, శ్రీమన్నారాయణ తదితరులు సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం


పాల్గొన్న అమలాపురం ఎంఎల్‌ఎ ఆనందరావు, నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఆపార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరించారు. మాజీ సిఎం ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు.

అమలాపురం: టిడిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గడియార స్తంభం సెంటర్లో ఎన్‌టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ నేతలు నివాళులర్పించారు. అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యం భారీ ర్యాలీగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత లక్ష్మి, కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, అధికారి జయలక్ష్మీనాయకులు మట్టా ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంఎల్‌ఎ ఆనందరావు గడియార స్తంభం సెంటర్లో భాస్కర్ల రామకష్ణ ఆయన తనయుడు తేజ లు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.

రామచంద్రపురం : టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నియోజవర్గంలో ఘనంగా నిర్వహించారు. మంత్రి సుభాష్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అనంతరం పార్టీ కోసం శ్రమించిన సీనియర్ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్తపేట: టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట బస్టాండ్ సెంటర్, రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన వేడుకలలో ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు, ఆకుల రామకష్ణ, కెవి.సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి,కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర, కాలేరు, వల్లూరు,కపిలేశ్వరపురం, తదితర గ్రామాల్లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమాల్లో టిడిపి అధికార ప్రతినిధి పుచ్చల శ్రీనివాస్, నామాల బొజ్జియ్య, పువ్వలచిట్టిబాబు, ముత్యాల సత్యనారాయణ, సాకా శ్రీనివాస్ తదితరులు, పాల్గొన్నారు


రామచంద్రపురంలో పార్టీ ఆవిర్భావ వేడుకల్లో మంత్రి సుభాష్

ఆలమూరు: మండల పరిధిలో వాడవాడలా టిడిపి ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. మడికిలో టిడిపి గ్రామ అధ్యక్షుడు దొండపాటి సుబ్బరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు చెల్లబోయిన వెంకట శివప్రసాద్, టిడిపి నేతలు కొత్తపల్లి కష్ణ, పంపన అంజిబాబు, అడ్డాల రాజు, పాలూరి బుల్లబ్బాయి, మల్యాల రాజేష్, అడబాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: గున్నేపల్లి అగ్రహారంలో టిడిపి గ్రామకమిటీ అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ పెదిరెడ్డి రామచంద్రరావు అధ్యక్షతన పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జి, టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, బూత్ కన్వీనర్ లు దిగుమర్తి పౌల్, విత్తనాల ప్రసాద్, పెదిరెడ్డి రాంబాబు, చొల్లంగి సాయి, అనుపిండి సీతారామయ్య, పేరాబత్తుల భూషణం, తదితరులు పాల్గొన్నారు.


కొత్తపేటలో పాల్గొన్న ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు

ముమ్మిడివరం: నగర పంచాయతీ పరిధిలోని టిడిస్పి కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు అర్ధాని శ్రీనివాసరావు అధ్యక్షతన టిడిపి ఆవిర్భావ వేడుకలు జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ శాసన సభ్యులు చెల్లి వివేకానంద తొలుత పార్టీ జెండాను ఎగురవేసి మాజీ సిఎం ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకుడు సత్తి నూకరాజుకి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గుత్తుల సాయి,చెల్లి అశోక్, దాట్ల పథ్వీరాజ్,నాగిడి నాగేశ్వరరావు, గొలకోటి దొరబాబు, దొమ్మేటి రమణ కుమార్, ములపర్తి బాలకృష్ణ, అడబాల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం: గోపాలపురం లో జరిగిన రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గోపాలపురం గ్రామ టిడిపి అధ్యక్షులు అధికారి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

మిస్టరీ... హిస్టరీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

క్రైస్తవ మత ప్రచారకుడు ప్రవీణ్ ప్రగడాల అనుమానస్పద మృతి యావత్ ప్రజానికాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేసింది. ప్రవీణ్ ఆంధ్ర రాష్ట్రమే కాకుండ దక్షిణాది రాష్ట్రాలకు సుపరిచితమే. ఆయన అనేక టీవీ చర్చా కార్యక్రమాలలో పాల్గొని తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పేవారు. ఈ విధంగా క్రైస్తవ సమాజంతో పాటు సామాన్యుల వీక్షకులలోనూ ఓ ప్రత్యేక స్థానాన్ని సముపార్చించారు. అటువంటి వ్యక్తి రాజమహేంద్రవరం హైవే సమీపంలో విగతజీవిగా పడి ఉండటాన్ని గుర్తించిన స్నేహితులు, బంధువులతో పాటు యావత్ క్రైస్తవ సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతిని గురి చేసింది. తన ప్రాణానికి ముప్పు ఉందంటూ గత నెలలోనే స్వయంగా ప్రకటించడం, కొద్ది రోజులకే మృత్యువాత పడటం పలు సందేహాలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో ఆందోళనలు మిన్నంటాయి. పారదర్శకంగా పోలీసులు విచారణ చేపట్టాలనే డిమాండ్ వ్యక్తమైంది. కొవ్వూరు వరకూ సీసీ ఫుటేజీలను వెల్లడించిన పోలీసుశాఖ సమగ్ర దర్యాప్తునకు ఎవరి వద్ద అయినా తగిన సాక్షాధారాలు ఉంటే తెలియజేయాలని కోరటం అనుమానాలకు తావిస్తోంది. మరోవైపు పూర్తి స్థాయి విచారణ చేయక ముందే ఓ గుర్తు తెలియని కారు ఢీ కొట్టిందంటూ ప్రచారం ఊపందుకోవటం విమర్శలకు దారి తీసింది. అయితే ప్రవీణ్ శరీరంపై గాయాలు ఉన్నాయని స్నేహితులు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు తేల్చిచెబుతున్నారు. ప్రవీణ్ పార్థివ దేహం పోస్టు మార్టం, హైద్రబాద్ తరలింపులలో ఈనేపథ్యంలోనే తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటువంటి సున్నిత మైన అంశాన్ని ఎటువంటి అపోహలకు దారి తీయకుండా క్రైస్తవ సమాజానికి భరోసా ఇవ్వాల్సిన బాధత్య కూటమి ప్రభుత్వంపై ఉంది. ఈ నేపథ్యంలో పోస్టు పార్టం రిపోర్టు ఆధారంగా ఓ నిర్ధారణకు వచ్చే అవకాశం ఉండటతో అందరి ఎదురు చూపులు పోస్టుమార్టం రిపోర్టువైపే ఉన్నాయి. ఏదేమైనా ఇటువంటి ఘటనలపై పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సి ఉంది.

విషాదం నింపిన ఫార్మా విద్యార్థి ఆత్మహత్య యత్నం

మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలకు ఫార్మా విద్యార్థి నాగాంజలి ఆత్మహత్యాయత్నం ఘటన దర్పనం పట్టింది. తాజా ఉదంతం యావత్ రాష్ట్ర ప్రజలను విషాదాన్ని నింపింది. నేటికీ ఆ యువతి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవటం బాధ్యత రాహిత్యాన్ని దర్పణం పడుతోంది. జిల్లాలో ప్రముఖ ఆస్పత్రులలో ఒకటైన కిమ్స్ బొల్లినేనిలో ఫార్మ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన విషయం విధితమే. అదే ఆస్పత్రిలో ఉద్యోగం చేస్తున్న దీపక్ అనే వ్యక్తి తనను శారీరకంగా, మానసికంగా వేధించటతో తట్టుకోలేని స్థితిలో తను ఈ నిర్ణయం తీసుకున్నానని, తన లాంటి దుస్థితి మరే అమ్మాయికి రాకూడదంటూ ఆమె రాసిన సూసైడ్ నోట్ చదివిన వారందరికీ కంటతడి పెట్టించింది. ఈ నేపథ్యంలో విద్యార్థి, మహిళా సంఘాలు రోడ్డెక్కటంతో అధికార



పార్టీ సైతం కదలిరాక తప్పలేదు. బాదిత యువతి విబి 10 ఎంజి తీసుకోవటంతో మునుపటిలా జీవించే అవాకాశం లేదని వైద్యులు తేల్చిచెబుతున్నారు. ఈ ఘటనలో ఆస్పత్రి యాజమాన్యం వ్యవహరించిన తీరు సర్వత్రా ఆందోళనకు గురి చేసింది. తొలి రోజు పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నా నిందితుని వివరాలను వెల్లడించకపోవటం, మరోవైపు ఘటన జరిగి రోజులు గడుస్తున్నా నాగాంజలి ఆరోగ్య స్థితిపై అధికారికంగా ఎటువంటి ప్రకటనా చేయకపోవటం విమర్శలకు దారి తీసింది. బాధితురాలి కుటుంబానికి భరోసా ఇవ్వాల్సిన మహిళా హోం మంత్రి కనీస చొరవ చూపించకపోవటం కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిలువుటద్దం పట్టింది.

శివారు భూముల నీరు లేక రైతులు గగ్గోలు

అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉందనే సామెతలా ప్రస్తుత పరిస్థితి ఉంది. గోదావరిలో పుష్కలంగా నీరు నిల్వలు ఉన్నప్పటికీ శివారు పంటలకు నీరు లభించటంలేదు. ధవళేశ్వరం బ్యారేజీ కట్టకముందు అతీవృష్టి అనావృష్టి పరిస్థితులు ఉండేవి. బ్యారేజీ పూర్తయిన దశాబ్దాల తర్వాత మళ్లీ ఈ దుస్థితి తలెత్తింది. ఈ దుస్థితి కేవలం పాలక పక్షాల నిర్లక్ష్యమేనని సుస్పష్టమవుతోంది. ప్రతి ఏటా వేసవిలో వేసవి పనులతో పాటు కాల్వల ఆధునీకరణ కార్యక్రమాలను గత ప్రభుత్వం అటకెక్కించింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లో ఈ పరస్థితిని అధిగమించటానికి తీసుకున్న చర్యలు శూన్యమనేఅభిప్రాయం రైతులలో వ్యక్తమవుతోంది. వంతుల వారీ విధానం అమల్లో అనేక అవకతవకలు చోటు చేసుకోవటంతో ఇరిగేషన్ అధికారుల తీరుపైనా విమర్శలు విన్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ఎదుట రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

ఠారెత్తిస్తున్న ఎండలు

భానుని ప్రతాపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 9 గంటల నుంచే ఎండలు ఠారెత్తిస్తున్నాయి. జిల్లాలో సరాసరి ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలకు చేరాయి.దీంతో మధ్యాహ్నం ప్రజలు బయటకు వచ్చేందుకు వెనకడుగు వేస్తున్నారు. మధ్యాహ్న సమయంలో ప్రధాన కూడళ్లు సైతం ఖాళీగా దర్శనమిస్తున్నాయి. వేసవి తాపం నుంచి సేదతీరేందుకు ప్రజలు కొబ్బరి బోండాలు, శీతల పానీయాలను ఆశ్రయిస్తున్నారు. అయితే చలివేంద్రాలు ఏర్పాటు చేయటంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లు వెనుకపడ్డాయి. దీంతో సామాన్యుల పరిస్థితి దయనీయంగా మారింది. వైద్య ఆరోగ్య శాఖ సైతం అప్రమత్తత లేకపోవటంతో అక్కడక్కడా వడదెబ్బ మృతులు నమోదవుతున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపి ప్రజారోగ్యం కాపాడాల్సిన బాధ్యతను తీసుకోవాలి.

నేరాలు ఘోరాలు

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎకె.మల్లవరం గ్రామానికి చెందిన గుతుర్తి అప్పారావు(68) శుక్రవారం ఉదయం కల్లు గీసేందుకు వెళ్లన్న క్రమంలో ద్విచక్రవాహనదారుడు ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో బలమైన గాయాలపాలైన అప్పారావును పిఠాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. ఆరోగ్యం విషమించి శనివారం సాయంత్రం మృతి చెందాడు. మృతుని కుమారుడు సుబ్రమణ్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

ఉపాధ్యాయినిపై దాడి

ప్రజాశక్తి - సీతానగరం

శనివారం సింగవరం గ్రామంలో ఉపాధ్యాయురాలిపై తల్లీకూతుళ్లు దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. సింగవరం ప్రాథమిక పాఠశాలలో కడలి నాగమణి కుమారి ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం సింగవరం గ్రామానికి చెందిన తల్లీకూతుళ్లు ఈలి నాగలక్ష్మి, ఈలి లావణ్య పాఠశాల ఆవరణలో ఉన్న మామిడి చెట్టు కాయలు కోశారు. ఈ విషయమై ఉపాధ్యాయురాలు నాగమణి కుమారి వారిని అడుగగా వాగ్వాదం జరిగింది. ఈ వాగ్వాదంలో తల్లీకూతుళ్ల ఇద్దరూ కలిసి ఉపాధ్యాయురాలిని విచక్షణా రహితంగా చేతులతో దాడి చేసి కొట్టారు. అనంతరం నువ్వు ఉద్యోగం ఎలా చేస్తావు అని ఉపాధ్యాయురాలిని భయభ్రాంతులకు గురి చేసి బెదిరించారని బాధితురాలు సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ గోవిందరాజులు ప్రాథమిక విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పూజలు చేస్తుండగా మహిళకు గాయాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ బయట ప్రాంగణంలో పూజలు చేస్తుండగా ప్రమాదవశాత్తు మహిళకు చేతులకు నిప్పంటుకొని గాయాలయ్యాయి. వివరాలు ప్రకారం రాయవరం మండలం వెంటూరు గ్రామానికి చెందిన ఎం.పద్మ వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి శనివారం వచ్చింది. దర్శన అనంతరం ఆలయ బయట ఉన్న దీపారాధన ప్రాంగణంలో దీపారాధన చేస్తుండగా ప్రమాదవశాత్తు ఆమె చీర అంటుకుంది. ఈ ఘటనలో ఆమె చేతులకు, శరీరానికి గాయాలయ్యాయి. వెంటనే ఆమెను అందుబాటులో ఉన్న 104 సాయంతో ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్ తరలించారు. బాధితురాలు పద్మను వాడపల్లి వెంకన్న ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు ఆలమూరు పిహెచ్‌సిలో పరామర్శించారు.

అశ్లీల నృత్యాలపై కేసు నమోదు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఈనెల 26వ తేదీన మూలపేటలో నిర్వహించిన పోలేరమ్మ జాతరలో జరిగిన అశ్లీల నృత్యాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. గ్రామదేవతల జాతర్లలో ఎవరైనా అశ్లీల నృత్యాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామదేవతల పేర్లు చెప్పి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

యువకులపై చాకుతో దాడి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పి.మల్లవరం పంచాయతీ పత్తిగొంది గ్రామంలోని మావుళ్ళమ్మ జాతరలో శుక్రవారం రాత్రి జరిగిన ఘటనలో ఇద్దరు యువకులపై చాకుతో దాడి చేయగా ఇద్దరికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన కుంచే నాగబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ శనివారం వివరాలు తెలిపారు. మావుళ్ళమ్మ జాతరలో ఎలిపే రాజేష్, ఎలిపే ఈశ్వర్, ఎలిపే సతీష్ తమపై చాకుతో దాడి చేసినట్లు కుంచే నాగబాబు ఫిర్యాదు చేశారన్నారు. ఈ దాడిలో కుంచే నాగబాబు, విజయ్‌కుమార్ అనే వ్యక్తికి గాయాలయ్యాయని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విలేజ్ సర్వేయర్లకు డ్రోన్ ఆపరేషన్‌లో శిక్షణ

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా లో 32 మంది విలేజ్ సర్వేయర్లకు డ్రోన్ ఆపరేషన్ లపై శిక్షణ ఇచ్చారని కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం అమలాపురం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో డ్రోన్లను ఎగరవేయడంలో శిక్షణ పూర్తి చేసుకున్న 32 మంది విలేజ్ సర్వేయర్లకు ఆయన శిక్షణ పూర్తి సర్టిఫికెట్లు, లైసెన్సులను అందజేశారు.కలెక్టర్ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ ప్రస్తుత ఆధునిక యుగంలోకీలకమైన సాధనంగా మారిందని డ్రోన్ల ను ఉపయోగించడం ద్వారా అనేక రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు అని తెలిపారు. డ్రోన్ల ను భూమి పర్యవేక్షణ వ్యవసాయం, నిర్మాణ రంగం, అగ్ని ప్రమాదాల నిర్వహణ, సైనిక పరిశీలన, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక రంగాలలో ఉపయోగిస్తున్నారన్నారు. డ్రోన్ టెక్నాలజీ అత్యంత సమర్థవంతంగా సమయాన్ని ఆదా చేస్తూ, ఖర్చులను తగ్గించి, సమర్థమైన, సురక్షితమైన పరిస్థితులను అందిస్తుందన్నారు. జిల్లాలో డ్రోన్ టెక్నాలజీని అందిపుచ్చుకొని అనేక పనులను సులభతరం చేసేందుకు శిక్షణ పొందిన డ్రోన్ ఆపరేటర్లను తయారు చేయాలనే ఉద్దేశంతో మొదటగా 32 మంది విలేజ్ సర్వేయర్లకు విజయవాడకు చెందిన డ్రోగో డ్రోన్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ ద్వారా 5 రోజులపాటు ట్రైనింగ్ ఇప్పించడం జరిగిందన్నారు. సంబంధిత సంస్థ 3 రోజులు థియరీ తరగతులు నిర్వహించి 2 రోజులు ప్రాక్టికల్ గా డ్రోన్లను ఎగురవేయడంపై శిక్షణ ఇచ్చారన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి లాగ్ బుక్స్, సర్టిఫికెట్లు, డిజిసిఏ లైసెన్సులు జారీ చేయడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విలేజ్ సర్వేయర్లు జిల్లాలో భూముల సర్వే, ఆక్రమణకు గురైన భూములు, అక్రమ ఇసుక తవ్వకాలు, వరదల సమయంలో పర్యవేక్షణ, ఆహార అందించడం తదితర కార్యక్రమాల నిర్వహణలో వినియోగించుకుంటామన్నారు.



దొరికిన విద్యార్థులతో సిఐ విద్యాసాగర్, ఎస్ఐ అశోక్

పరారైన విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగింత

ప్రజాశక్తి - ఆలమూరు

తల్లిదండ్రులు మందలించారని అలిగి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆరుగురు విద్యార్థుల జాడను పోలీసులు 24 గంటలు గడవకుండానే తెలుసుకున్నారు. ఆలమూరు ఖండ్రిగ పేటకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఈనెల 24న ఇంటి నుంచి వెళ్లిపోయారు. దీనిపై శుక్రవారం తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కొత్తపేట డిఎస్పి సుంకర మురళీ మోహన్ పర్యవేక్షణలో రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్ఐ ఎం.అశోక్ గాలింపు చర్యలు చేపట్టారు. సిఐ విద్యాసాగర్ బృందం బాలలను పి గన్నవరం లంకల లో వారిని గుర్తించి ఆలమూరు తీసుకుని వచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. విద్యార్థుల జాడ కనుక్కోవడానికి కషి చేసిన మీడియాకు ఆయన కతజ్ఞతలు తెలిపారు.

కేసును ఛేదించిన పోలీసులకు అవార్డులు

మండల కేంద్రమైన ఆలమూరులో ఖండ్రికపేటకు చెందిన ఆరుగురు విద్యార్థుల అదృశ్యం కేసును ఒకరోజు గడవకముందే ఛేదించిన పోలీసులు అవార్డులు అందుకున్నారు. అలాగే అవార్డులతో పాటుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నుంచి ప్రశంసలు పొందారు. అవార్డులు అందుకున్న వారిలో కొత్తపేట డిఎస్పి సుంకర మురళీ మోహన్, రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్ఐ ఎం.అశోక్ ఉన్నారు. శనివారం జిల్లా ఎస్పి కార్యాలయంలో ఎస్పి బి కష్ణారావు చేతుల మీదుగా ఈ అవార్డులను వారికి అందజేశారు. ఈ మేరకు అవార్డులు అందుకున్న పోలీస్ సిబ్బందిని నియోజకవర్గంలో పలువురు ప్రముఖులు అభినందించారు.

24 గంటల్లోనే వెతికి పట్టుకోవడం అభినందనీయం

అమలాపురం: ఈనెల 24 వ తేదీ రాత్రి 9 గంటలకు ఆలమూరు మండలంలోని కండ్రిగ పేటకు చెందిన 12 నుండి 14 సంవత్సరంలో వయస్సు గల ఆరుగురు మైనర్లు ఎవరికీ చెప్పకుండా ఇంటిలో నుంచి వెళ్ళిపోయిన ఘటనలో 24 గంటల్లోపే వారిని వెతికి పట్టుకున్నారని ఎస్పి కృష్ణారావు తెలిపారు. పట్టణంలో జిల్లా ఎస్పి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

ఐటిడిపి మండల కన్వీనర్ రాజేష్ మృతి తీరని లోటు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఐటిడిపి మండల కన్వీనర్ గా పనిచేస్తున్న మధుర రాజేష్(27) అకస్మిక మృతి అతని కుటుంబానికి టిడిపి కుటుంబానికి తీరనిలోటని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఉప్పలగుప్తం పంచాయతీ పేరాయి చెరువుకు చెందిన టిడిపి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మధుర నరసింహమూర్తి కుమారుడు రాజేష్ శుక్రవారం అతని పొలంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. శనివారం పేరాయి చెరువులో రాజేష్ భౌతికకాయాన్ని ఎంఎల్ఎ ఆనందరావు సందర్శించి భౌతిక కాయంపై టిడిపి పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. రాజేష్ తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ ఆనందరావు ఓదార్చి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. రాజేష్ భౌతికకాయానికి నివాళులర్పించిన వారిలో ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, జడ్‌పిటిసి మాజీ సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, సీనియర్ దళిత నాయకుడు ఇసుకపట్ల రఘుబాబు,కూటమి నాయకులు ఉన్నారు.

ఇద్దరికి మంత్రి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కె.గంగవరం

ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఇద్దరు వ్యక్తులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కె. గంగవరం మండలం పేకేరు, శివల గ్రామాల్లో పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేకేరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఏడుకొండలకు రూ.15 వేలు, శివల గ్రామంకు చెందిన మానసిక వికలాంగుడు పితాని బ్రహ్మంకు రూ.5 వేలు మొత్తం రూ.20వేల సాయం అందజేశారు.

పరిశోధనలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

వ్యవసాయ విద్యార్థులకు స్థానిక వ్యవసాయ పరిశోధనా స్థానంలో జరుగుతున్న వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, హైబ్రిడ్ ఉత్పత్తులపై శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరిశోధనా స్థానం అధిపతి డాక్టర్ ఎం.రామభద్రరాజు, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మానుకొండ శ్రీనివాస్, డాక్టర్ ఎ.సీతారామ శర్మ, వి సుజాత వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా జరుగుతున్న ప్రగతిని వివరించారు.

షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో యువతకు ఉపాధి

ప్రజాశక్తి - అంబాజీపేట

పంచాయతీ స్థలాలలో షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణంతో అభివృద్ధికి ఆదాయ వనరుగా కాకుండా స్థానిక యువతకి ఉపాధి అవకాశాలకు దోపడుతుందని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. ముక్కామలలో పంచాయతీ ఆద్వర్యంలో బిఎస్ఎన్ షాపింగ్ కాంప్లెక్స్ భవన సముదాయాలతో శనివారం సర్పంచ్ బండారు వెంకటలక్షితో కలిసి ఎంఎల్ఎ ప్రారంభించారు. నిరుపయోగంగా ఉన్న పంచాయతీ స్థలాలలో ఇటువంటి నిర్మాణాలు చేపడితే ఆదాయ వనరులు గానే కాకుండా అభివృద్ధికి ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ స్టేట్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు,బండారు మల్లి,పంచాయతీ కార్యదర్శి కె.రామకృష్ణ, కూటమి నాయకులు, పంచాయతీ పాలవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన సత్తిబాబుకు సన్మానం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

వన్నె చింతలపూడి పంచాయతీ జెఎబి సి పి.సత్తిబాబు ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా శనివారం అమలాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ వి.బాబ్జిరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సత్తిబాబును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఒ పి. బొజ్జిరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల విస్తరణ అధికారి బి.మంగాదేవి, మండలం లోని అన్ని పంచాయతీ ల కార్యదర్శులు, పంచాయతీ ఉద్యోగులు, అన్ని సచివాలయంల ఉద్యోగులు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయనకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.



సత్తిబాబు ను సన్మానిస్తున్న డిఎల్‌పిఒ తదితరులు

యువతకు స్వీయ రక్షణ అవసరం

ప్రజాశక్తి - రావులపాలెం

విద్యార్థి దశలో ఉన్న యువతకు స్వీయరక్షణ ఎంతో అవుసరం అని కొత్తపేట లీగల్ సర్వీసెస్ అథారిటీ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జశ్వంత్ యాదవ్ అన్నారు. మండలపరిధి పొడగట్లపల్లి జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల లో వేజ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ పోతుమూడి శేషారత్నం అధ్యక్షతన జరిగిన అవగాహనా సదస్సు లో ముఖ్యఅతిథులుగా కొత్తపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జశ్వంత్ యాదవ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫర్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్టు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల రక్షణ కు ప్రభుత్వం ఎప్పటికప్పుడు అనేక చట్టాలు చేస్తుందని వాటిలో పోక్సో యాక్టు అత్యంత కీలకమైనదని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అనేక సంఘటనలు బాధాకరమని అటువంటివి పునరావతం కాకుండా మనమందరం కృషి చేయాలన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశలో ఉన్న యువతకు స్వీయ రక్షణ ఎంతో అవసరమని వార తమ దృష్టిని చదువుపై కేంద్రీకరించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఉద్బోధించారు. తాత్కాలిక ఆకర్షణకు లోను కాకుండా సత్ప్రవర్తన కలిగి ఉండాలని తద్వారా తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రస్తుత టెక్నాలజీ వినియోగంలో యువత అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు సంప్రదించవలసిన టోల్ ఫ్రీ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వీటిని వినియోగించాలని తెలియజేశారు. కార్యక్రమంలో లీగల్ సెల్ సీనియర్ న్యాయవాదులు అల్లు భాస్కర్, ఎటి ప్రభాకర్, నిట్ల వాసు, కోటిపల్లి రామారావు, ఎంఇఒ ఆర్. నాగకుమార్, ప్రధానోపాధ్యాయులు వంశీకృష్ణ, పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ జాలాది సహదేవుడు, పోలీసు శాఖ, మహిళా పోలీసులు, పాత్రికేయులు గోపిశెట్టి రామచంద్రుడు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

31న ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

ప్రజాశక్తి - అమలాపురం

రంజాన్ సెలవు ప్రభుత్వ దినం సందర్భంగా ఈనెల 31న సోమవారం జిల్లా డివిజన్, మండల స్థాయిలలో ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమాలు రద్దు చేయ డమైందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించి ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించ వలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఘనంగా నూకాంబిక అమ్మవారి తీర్థం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర, కపిలేశ్వరపురం, గ్రామాల్లోని కొలువైయున్న నూకాంబిక అమ్మవారి ఆలయాల వద్ద శనివారం అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా శ్రీరామకృష్ణ

ప్రజాశక్తి - మామిడికుదురు

మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా లూటుకుర్రు (బాడిలంక) కి చెందిన అప్పన శ్రీరామకృష్ణను నియమిస్తూ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి శనివారం ఆదేశాలు జారీ చేశారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో నగరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అప్పన శ్రీరామకృష్ణకు మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా నియామక పత్రం అందజేశారు. డిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమ లో పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీను, ఐఎన్‌టియు జిల్లా అధ్యక్షులు నీతి పూడి బాల సత్యనారాయణ, రాజోలు ఇన్‌ఛార్జి సరెళ్ల ప్రసన్న కుమార్, తోటే ప్రతాప్,గొల్ల సతీస్, బొంతు రాజేంద్రప్రసాద్, కొండేటి వెంకటేశ్వరరావు, చింతా బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో ఉగాది వేడుకలు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఉగాది వేడుకలు ఒకరోజు ముందు గానే విద్యార్థులు, ఉపాధ్యాయులు నడుమ శనివారం నిర్వహించారు. విద్యార్థులు ఉగాది పచ్చడిని తయారుచేసి పలువురికి అందజేశారు. అనంతరం సేవ రత్న కరాటం ప్రవీణ్ పంచాంగ పఠనం నిర్వహించారు.